# చలిజ్వరము.

## (Malaria.)

## మధుమేహము. రాజయక్ష్మ.

## (Diabetes.) (Consumption.)

---


ప్రపంచమంతటను విరివిగా వ్యాపించిన వ్యాధులు [illegible] యున్నవి. అందు ౧. చలిజ్వరము. ౨. మధుమేహము, లేక [illegible] 3. రాజయక్ష్మ. ఈ మూడు వ్యాధులను [illegible] దును తగుప్రయత్నములు జరుగుచున్నవి. ఇట్టి [illegible] వ్యాధులను గురించి మన ప్రాచీనమహర్షులు కనుగొనిన [illegible] నవీన [illegible] మన ఆయుర్వేదీయ [illegible] ననుసరించిన చికిత్సలు వాని [illegible] స్వానుభవమునంగల [illegible] లను మొదలు [illegible] పొందుములను పథ్యనియమములను [illegible] "చలిజ్వరము" "మధుమేహము" "రాజయక్ష్మ" [illegible] వివరింపంబడియున్నవి.

ఈ మూడు పుస్తకములును [illegible].

ఆయుర్వేదాశ్రమం. మదరాసు. | వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్యులు, [illegible]

# AYURVEDA

## The Arshaic System of Hindu Medicine



Ayurveda Marthanda Bhishangmani

**Pandit D. Gopalacharlu, A. V. S.**

# AYURVEDA

## The Arshaic System of Hindu Medicine

---

*AN ESSAY*

BY


Ayurveda Marthanda Bhishangmani

**Pandit D. Gopalacharlu, A. V. S.,**

*Principal, S. K. P. D. Ayurveda College, and Ayurveda Doctor and Senior Physician, S. K. P. D. Hospital, Madras; Examiner, Mysore Ayurveda Vaidya Examinations; Commentator on Madhava Nidana, Susrutha Samhita, etc., and Gold Medalist at the Various Industrial and Agricultural Exhibitions in India.*


---


MADRAS:

THE AYURVEDIC PRINTING WORKS

*[illegible], Acharappan Street.*


---




1910.

[Price As. 4.

# ఆయుర్వేదము

[illegible]

---

చెన్నపురి గవ. ఇ. ఎం. ఎ. ఆయుర్వేదకాలేజీ ప్రిన్సిపాల్,

గవ. ఇ. ఎం. ఎ. హాస్పటల్ ప్రధానవైద్యులును,

మైసూరు [illegible] సంస్కృత విద్యాపీఠములో

ఆయుర్వేద ఉపాధ్యాయులును,

భారతఖండమునందలి [illegible] అగు ఆ చే

[illegible]

[illegible]

ఆయుర్వేద [illegible]

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్. [illegible]

రచితము


---

చెన్నపురి

ఆయుర్వేదముద్రాక్షరశాల

[illegible]

ప్రథమ కాపీరైట్.] ౧౯౩౦. [వెల ౮ అణాలు.



# PREFATORY NOTE.

In the following pages is printed an article I contributed to the New Year number of *Andhra Patrika* of Bombay. In it, I have sought to prove that the Ayurvedic system of Hindu Medicine is as old as the Vedas. Our ancient Rishis considered it absolutely necessary for every Hindu to attend to the preservation of health in order to prolong life as this is essential to the due performance of Dharmas or duties enjoined by Shastras [illegible]. Following in the wake of the Rishis who wrote valuable treatises on all the various departments of medical Science, eminent physicians of old have left us a mine of medical literature. In this article I have shown the comprehensiveness of the Science as propounded by our ancients and the high esteem in which this system of treatment was held by our forefathers. I have drawn special attention to the fact that Surgery was not unknown to the Hindu physicians of old. Well known treatises Susruta and others describe delicate operations, the instruments to perform them and various sterelizing processes for preparing the instruments before use. I sincerely hope that some eminent doctor conversant both with the Western and Eastern systems of Medicine would make a thorough study of these ancient modes of Surgical treatment and do all that is necessary to modernise the Ayurvedic Surgery in order to save it from unmerited oblivion and obloquy to which it has till now been consigned.

*Madras,*
*1st October, 1910.*

**Pandit D. GOPALACHARLU**

# పీఠిక.

[illegible]

చెన్నపట్టణము,
1910 సం॥ అక్టోబరు నెల 1 తేది.

పండిత డి. గోపాలాచార్యులు.



శ్రీః

# ఆయుర్వేదము.

ఆయుర్వేద మనఁగా నేమో, ఎవ్వి ప్రయోజనముల్నిచ్చునదో, అంతరంగముల విషయ విశేషంబు లెట్టివో, అందలి ప్రధానాంశంబు లెవ్వియో, శారీరకములగు విషయములన్నిటిని వివరముగఁ దెలిపెడినట్టి యాయుర్వేదగ్రంథము లున్నను ప్రస్తుతగ్రంథమున [illegible] మాత్రము సంక్షేపముగ వ్రాయుచున్నాఁడను.

**ఆయుర్వేద శబ్ద వ్యుత్పత్తి.** ఆయుష్ వేద అను రెండు పదములచే సమాసమగుచు "ఆయుర్వేద" మను నామమేర్పడినది. 'ఆయుః అనేన విందతి వేత్తి' 'ఆయుర్వేదః' అను వ్యుత్పత్తిచేత ఆయువును (అనఁగా, "శరీరేంద్రియ సత్వాత్మ సంయోగో ధారిజీవితం నిత్యగశ్చానుబంధశ్చ పర్యాయైరాయురుచ్యతే" అను ప్రమాణము ననుసరించి శరీర, ఇంద్రియ, సత్వ, ఆత్మలు, ఒకటిగఁ జేరియుండుటయే ఆయువు) పొందుటకు, దాని దెలిపెడిదను నదియే ఆయుర్వేదమని తెలియుచున్నది.

**ఆయుర్వేదమునకు ప్రాచీనత.** "ఋగ్వేదస్యాయుర్వేద ఉపవేదః" అను వ్యాసస్మృతి, చరణవ్యూహాదులచేత సనాతనకాలమునుండియు [illegible] [illegible] ములయందలి చరిత్రకారులచేఁ బ్రకటింపబడి [illegible]

బడుచున్నట్టియు ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేదములనెడి నాలుగువేదములలో మొట్టమొదటిదగు ఋగ్వేదమునకు ఆయుర్వేదము ఉపవేదమని తెలియుచున్నది.

అనాదియగు ఋగ్వేదమున కుపవేదమగుటచేతను ఋగ్వేద అథర్వ వేదాదులయందు "అ. 6. మ 22 సుమిత్రియాన ఆపఓషధయస్సంతు" యజుర్వేదమునను. "త్రిర్నో అశ్వినా దివ్యాని భేషజా" అని 1-3-4 ఋగ్వేదమునను "సర్వమాయురేతి యఏవం విద్వానుష్ణిహాకురుతే" ఐ. బ్రా. 1-5. అనియు వైద్యప్రతిపాదకములగు శ్రుతులు పెక్కులుగాఁ గానంబడుట చేతను ఈ ఆయుర్వేదముకూడ నతి ప్రాచీనతమమని యూహింపఁదగియున్నది.

ఆయుర్వేదమున కుపవేదత్వనిర్ణయము.

మొట్టమొదట మహర్షులు పారలౌకిక సుఖావహములగు శ్రుతులనన్నిటిని ఋగ్యజుస్సామాథర్వ సంహితలుగ సమకూర్చినపిదప నిహసుఖముల నన్నిటిని బోధించెడు మిక్కిలి నెక్కుడుగనుండు మిగిలిన శ్రుతులలో చికిత్సాద్యారోగ్యభాగముల ననుకూలించిన శ్రుతి సముదాయమున కాయుర్వేదమనియు, గానమునకు సంబంధించిన శ్రుతులకు గాంధర్వవేదమనియు, అస్త్ర శస్త్రములకు సంబంధించిన శ్రుతిసమూహమునకు ధనుర్వేదమనియు శిల్పమునకు సంబంధించిన శ్రుతిజాలమునకు స్థాపత్యవేదమనియు దెలియుచున్నయది. ఈరీతి నాలుగువేదములయుపలక్షణము సమ

కూర్పఁబడిన ఆయుర్వేద, గాంధర్వవేద ధనుర్వేద స్థాపత్య వేదములు నాలుగింటికి నుపవేదములైయుండె ననంతరమునను జ్యోతిషాదులను వేదాంగములనియు నామధేయముల ఋషిపుంగవులు వ్యవహరించిరని తెలియవచ్చుచున్నది. అట్లగుటవలన ఋగ్వేదాదులయందు నాయుర్వేదప్రతిపాదకములగు శ్రుతులు లేక యుండవచ్చును.

అట్టి శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము ఆనుపూర్విక ముగ ఋగ్వేదాదులవలెఁ గానరాకున్నను ఋగ్వేదాదుల యందు చికిత్సా బోధక శ్రుతులు తఱచుగఁ గానంబడుట చేతను శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము కూడ నుండెనని యూహింపవలెను.

ఆయుర్వేదోపదేశ పరంపర.

తాదృశ శ్రుత్యాత్మకంబగు నాయుర్వేదం బును బ్రహ్మ చతుర్ముఖునకును, చతుర్ముఖుండు దక్షప్రజాపతికిని, దక్షుండు అశ్వినీదేవతలకును, అశ్వినీదేవతలు సహస్రాక్షునకును, ఇంద్రుండు ఆత్రేయులకును, ఆత్రేయులు అగ్నివేశులకును, అగ్నివేశులు భేడజాతూకర్ణ ధన్వంతరి చరకసుశ్రుతులు మొదలగువారలకును, క్రమప్రాప్తంబుగ నుపదేశించినట్లు పరంపర తెలియుచున్నది.

ఈ యాయుర్వేదము శ్రుత్యాత్మకమగుటచేతను, సర్వజ్ఞులకును దెలిసికొనుటలో సుగ్రహమైన దగుటచేతను, శల్య చికిత్స, కాయచికిత్స, రసాయన చికిత్స, మొదలగు చికిత్సల

న్నియు పరస్పరముగ సంకలితమ్ములుగ నుండునట్లుగను చతుర్ముఖుండను గూఢమగు ప్రసూత్యాత్మకమగు నీయాయుర్వేదమును ప్రత్యేకప్రత్యేకములగు శస్త్రచికిత్స, కాయచికిత్స, బాలచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సాదుల నాచరించుటలో వైద్యులకు నధికమగు సౌకర్యంబు లుండునట్లును సర్వజన సుబోధకంబుగ;

1. శల్యతంత్రము = (Science of Surgery.)
2. శాలాక్యతంత్రము = (Science of Eye, Nose, Throat &c. Diseases.)
3. కాయ చికిత్స. = (General Treatment.)
4. భూతవిద్య = (Demoniacal Diseases.)
5. కౌమారభృత్యము = (Management of Children.)
6. అగదతంత్రము = (Texicology.)
7. రసాయనతంత్రము = (Science of Reguvoration.)
8. వాజీకరణతంత్రము = (Science of Aphrodisiacs.)

అను నెనిమిది విధములుగ విభజించి లక్షశ్లోకములు గలిగి వేయి అధ్యాయములుగ నేర్పడిన "బ్రహ్మసంహిత" యను గ్రంథమును వెల్లడిపఱచినట్లు సుశ్రుతాది గ్రంథములనుండి తెలియవచ్చుటయేకాని ఆయూనుపూర్వికమగు గ్రంథమువాత్రము ఈ ప్రాంతములం గానరాకున్నది.

శల్యతంత్రాదుల వివరము. 1. శల్యమనఁగా, నానావిధములగు గడ్డి, కొయ్యలు, రాళ్లు, ఇసుక, ఇనుము మొదలగు లోహములు, పెంకులు, ఎముకలు, వెండ్రుకలు, గోళ్లు మొదలగునవి శరీరమునందనేక కారణములచేఁ బ్రవేశించి, విని

ధ రూపములుగఁ గలుగుచుండునట్టి రోగములను; సంశమనము, పాకముఖము, మొదలగు శస్త్రములచేతను, క్షారము, అగ్ని మొదలగు ఇతర సామగ్రులచేతను, బాహ్యాభ్యంతర రూపములగు చికిత్సలను బోధించు భాగము.

2. శాలాక్యమనఁగా, భుజములకు మీఁదనుండు చెవులు, ముక్కు, ముఖము, నేత్రములు మొదలగు వానియందుఁ బుట్టెడు వ్యాధులను శమింపఁజేయు చికిత్సలను దెలుపు భాగము.

3. కాయ చికిత్సయనఁగా, సర్వశరీరమునందుఁ బుట్టెడు జ్వరము, అతిసారము, రక్తపిత్తము, శోషము మొదలగు వ్యాధుల ప్రతీకారములను వివరించు భాగము.

4. భూతవిద్య యనఁగా, దేవ, అసుర, గంధర్వ, యక్ష, రక్షః, పితృ, పిశాచ, నాగ గ్రహాదిదుష్టగ్రహములచే పీడితులగుచున్న వారలయొక్క పీడానివృత్తిసహాయ చికిత్సలను విభాగము చేయు భాగము.

5. కౌమార భృత్యమనఁగా, బాలుర సంరక్షణ, తల్లుల చనుబాలయొక్క దోషాదోషముల విభాగము, పాలవలన వచ్చెడి బాలురరోగములు, మొదలగు వానిని దెలుపుచు వాని ప్రతీకారములను వివరించు భాగము.

6. అగదతంత్రమనఁగా, పాములు, తేళ్లు, జెఱ్ఱులు, ఎలుకలు, మొదలగు వాని విషముల నివారణోపాయ

పాషాణము మొదలగుకందమూలు పత్ర ధాతువిషములు, ఆవిష ములు గలిగించు దోషములవిభాగములు మొదలగునవి తెలిసికొను నుపాయములను ఆయాదోష ప్రతీకారములను, ప్రత్యేక ప్రత్యేక పదార్థములనుగలుపుటచేఁ గలుగు విషదోషాదుల ను, వివరించు భాగము.

7. రసాయన తంత్ర మనఁగా, ముదిమినిఁ బోఁగొట్టి ఆయుస్సును బుద్ధిని బలమునువృద్ధిపఱిచి రోగములను నివర్తింపఁ జేయునట్టి ఔషధములను నిరూపించు భాగము.

8. వాజీకరణ తంత్రమనఁగా, అల్పమయిన, దోష ములచే దుష్టమయిన క్షీణమయిన రేతస్సుగలవారలకు ఆప్యాయనము, ప్రసాదము, ఉపచయము, వీనిని గలుగఁజేయు నిమిత్త మును, సంతోషమును గలుగఁజేయు నిమిత్తమును, ఏర్పడినట్టి యౌషధ భాగము.

ఇట్లు ఎనిమిది విధములుగ విభాగము చేయఁబడిన శాస్త్ర మందు చికిత్సకు ఎన్ని విధములగు, సాధనసామగ్రులకు నంగము లావశ్యకములోయవి యన్నియు లోపము లేకుండునట్లు పై నెనిమిది తంత్రములుగ నేర్పాటుచేసి యితర వైద్యశాస్త్రి కారులయొక్క సాహాయ్య మవలంబింపకయే, పెక్కు గ్రంథ రత్నంబులు ఋషిపారంపర్యముగ రచియింపఁబడి యున్నయవి.

పై నెనిమిదివిధములగు నంగములతోఁ జేరిన చికిత్సా శాస్త్రమునం దనేక గ్రంథములు గానవచ్చుచున్నను, వైదిక

కాలమున నాగ్యులకుంగల జ్ఞానమును దెలియంజేయు శ్రుతు లనేకములున్నను ప్రకృతకాలమునందు శస్త్రచికిత్సా కాయచికిత్సాదులను బోధించు శ్రుతులను గొన్నిటిని మాత్రముదాహరించుచున్నాఁడను.

శల్యతంత్రబోధక శ్రుతులు

"యజ్ఞస్య శిరోచ్ఛిద్యత తే దేవా అశ్వినావబ్రువన్ భిషజౌ వై స్థ ఇదం యజ్ఞస్య శిరః ప్రతిధత్తమితి......తావేతద్యజ్ఞస్య శిరః ప్రత్యధత్తాం" యజు. 6-4-9 యజ్ఞపురుషుని శిరస్సు ఛేదింపఁబడినప్పుడు దేవతలు దేవవైద్యులని విఖ్యాతిగాంచిన యశ్వినీదేవతలను యజ్ఞపురుషుని శిరస్సును మరల సంధానము చేయుఁడనియాజ్ఞయిచ్చినచో వారలు వారిశస్త్రక్రియాకౌశలముచే యజ్ఞపురుషుని శిరస్సును సంధించిరనియు,

"సద్యోజంఘామాయసీం విశ్పలాయై" ఋ. 1-అ 8-సూ. 186-116-5.

విశ్పలయను స్త్రీకి కాలువిఱిగినప్పుడినుముచేఁ జేయఁబడిన కాలును అర్ధరాత్రికాలమునందే అశ్వినీదేవతలు సంధానము చేసిరనియు ఋగ్వేదప్రథమాష్టకమున,

"తస్మా అక్షీ నాసత్యా విచక్ష ఆధత్తమదస్రాభిష జాధర్వా" అట్లే మఱి యొకసమయమునఁ గన్నుపోయినవారికి వేరొకటిదియగు కన్నును దెచ్చి యమర్చి అశ్వినీదేవతలు చికిత్స చేసిరనియు, శిరస్సంధాన అక్షిసంధాన శ్రుతులచే బోధితములగు విషయములచేత, శాలాక్యతంత్రమందలి శస్త్రకర్మము

నైపుణ్యము బోధింపఁబడుచున్నది. మఱియు జంఘాసంధాన బోధకమగు శ్రుతిచేత శల్యతంత్రసామాన్యమగు శస్త్రికౌశలము తేటపడుచున్నది.

రసాయనతంత్రబోధకశ్రుతి. “యువంచ్యవానమశ్వినా జరంతం పునర్యువానం చక్రథుశ్శచీభిః”—ఋ. 1-8-5. ముదిమితనము ననుభవించుచున్న చ్యవనుఁడను ఋషిని అశ్వినీదేవతులు చికిత్సా కుశలతచేత మరల యౌవనవంతునిగఁ జేసిరని దెలియవచ్చుటవలన రసాయనతంత్ర నైపుణ్యము అధికముగఁ గొనియాడఁదగియున్నది.

కాయచికిత్సాబోధకశ్రుతులు. “నక్తంజాతాస్యోషధే” అథ 1-5-23— రాత్రులయందుఁ బుట్టినపసుపు, గుంటగలగర, పాపర, నీలి, అనునోయోషధులారా, మీరు నా శరీరమునందలి కిలాసమును (బొల్లి) పలితము (తలనెఱయుట)ను, పోనడచి మరల స్వాభావికమగు రూపమును గల్గింపుఁడు.

“త్రిర్నో అశ్వినాదివ్యాని భేషజా ...
త్రిధాతుశ్శర్మ వహతంశుభస్పతీ. ఋ 1-34-6.

ఓ అశ్వినీదేవతలారా! శుభకరంబులగు నోషధుల కధిపతులగు మీరలు దేవలోకభూలోకములయందుఁబుట్టిన యోషధులను మూడుసార్లు మాకొసంగుఁడు. అట్టి మూఁడువిధములగు నౌషధములచేత వాత, పిత్త, శ్లేష్మంబులను మూఁడుధాతువులను సుఖము నొందింపుఁడు. బృహస్పతిపుత్రుండగు శంయుఁడులనువానికిం గలసౌఖ్యమును నాకుమారునికిం గల్గింపుఁడు.

"వాత ఆవాతు భేషజం శంభుమయోభునో
హృదే ప్రణ ఆయూంషి తారిషత్" ఋ. 8-8-44.

వాయుదేవుండు రోగమును శమింపఁజేయునదియు, హృదయమునకు సుఖమును గల్గించునదియునగు నౌషధము నిచ్చుఁగాక. దానంజేసి మాకు అనంతంబుగ నాయువు వృద్ధి నొందుఁగాక.

ఇట్లు కీటాణునాశక, త్రిదోషశామక, హృదయసుఖజనక చికిత్సావిశేషములు కాయచికిత్సయందలి గౌరవము నుద్ఘోషించుచున్నవి.

ఇత్తెఱంగున వైదిక కాలమునందు ఋగ్వేదాదులు శస్త్రచికిత్స, కాయచికిత్స, అష్టాంగ చికిత్సాదిబోధకములగు ఆర్యవైద్య శాస్త్రముయొక్క అభివృద్ధి నుద్ఘోషించుటచేత నాఁటివారలు శస్త్రచికిత్స, కాయచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సలయందును నేర్పరులు కారని యెవరు చెప్ప సాహసింపఁగలరు?

ఈరీతి వైదిక కాలముననే యున్నతపు అభివృద్ధిగాంచిన యాయాయుర్వేద చికిత్సలు ఋషిపరంపరగ నభివృద్ధిని బొందుచున్నవనుటకు రెండువేలవత్సరములకుపూర్వము విరచితములగు జగత్ప్రఖ్యాతములగు చరక సుశ్రుత వాగ్భటాదిగ్రంథములయందుం గల రోగనివర్తకములగు ఔషధులను వానిచే జేయంబడు నౌషధములను గురించి చిరకాలమునకు పూర్వమే యాయుర్వేదచి [illegible] గౌరవమును బొందినదనుటయు, ఔ...

రోగములను కుదుర్చుటయందును మిక్కిలి నిపుణులనుటయు ఆబాలగోపాలము సుప్రసిద్ధముగ నిదర్శనములుగ నున్నయవి.

మఱియు సర్ విలియం హాంటర్ అను సుప్రసిద్ధహూణ చరిత్రకారుఁడు "భారతీయు లాయుర్వేదీయౌషధములయందును ఓషధితత్త్వ నిరూపణమునందును చిరకాలమునకుఁ బూర్వమే ఖ్యాతిగాంచిరనియు" వెండియు "హిందువులపదార్థతత్త్వశాస్త్రమును మనము దానివలనఁబొందినయుపకారమునుబట్టి చూచిన యెడల నుబ్బసరోగములకు నల్ల ఉమ్మెత్త ఆకుయొక్క పొగను పీల్చుట, పక్షవాత అజీర్ణవ్యాధులకు ముషిణిని ఉపయోగించుట మొదలగు హిందువుల పురాతనచికిత్సలను ఐరోపాఖండమున వైద్యశాస్త్రజ్ఞులు నవీనముగ నవలంబించిరనుసంగతిని మనము జ్ఞప్తికిఁదెచ్చుకొనినయెడల వారిచికిత్సలలో ననేకము లమూల్యగుణములు గలవిగానుండుట స్పష్టమగుచున్నది" అని లండన్ నగరమునందలి కింగ్సు కాలేజీలోనుండు ప్రొఫెసర్. జే. యఫ్. రాయల్. యం. డి. ఎఫ్. ఆర్. అండ్ యల్. ఎస్. అను ఓషధితత్త్వ శాస్త్రిపండితుడును నుడివెను.

ఈరీతిఁ బాశ్చాత్యవైద్యవరులు కాయచికిత్సల నుద్దేశించి యుద్ఘోషించుచుండుటచేత నార్యులు ఔషధములచేఁజికిత్సలను జేయుటలో మిగులసమర్థులనుట మిక్కిలి పురాతన విషయమైన దగుటచే నా కాయచికిత్సనుగుఱించి ముచ్చటించుట ప్రకృతము మాని యక్కాలమున వారికిఁగల శస్త్రచికిత్సయందలి నేర్పరి

తనము ఉత్కృష్టమైనది. శస్త్రవైద్యమునందు ప్రయోగింపబడు ఆశస్త్రచికిత్సయందు యంత్రము లెట్టివియు నుపయోగించు శస్త్రములు త్పను సమర్థతముగా నుండునట్టివి యంత్రములు, శస్త్రములు, క్షారములు, మొదలగు వానిని వానివానిపనులు వానిప్రయోజనములు మొదలగువానిని సవిస్తరముగా వ్రాయుచున్నాడు.

శస్త్రచికిత్స యెనిమిదివిధములు. "శస్త్రకర్మాష్టవిధం"

| | | | |
|---|---|---|---|
| 1. ఛేద్యము | = నరుకుట | = | Incising. |
| 2. భేద్యము | = గంటుగా చీల్చుట | = | Excising. |
| 3. లేఖ్యము | = గీచుట | = | Scraping. |
| 4. వేధ్యము | = గ్రుచ్చుట | = | Puncturing. |
| 5. ఏష్యము | = వెదకుట | = | Probing. |
| 6. ఆహార్యము | = పెరికివేయుట | = | Extracting. |
| 7. విస్రావ్యము | = స్రవింపజేయుట | = | Secreting fluids. |
| 8. సీవ్యము | = కుట్టుట | = | Suturing. |

అని శస్త్రములచే చేయదగిన కృత్యము లెనిమిదివిధములుగ సుశ్రుత. సూ. అగ్రోపహరణీయాధ్యాయమున వివరింపబడెను.

యంత్రములు. "యంత్రశతమేకోత్తరం" సుశ్రుత. సూ. అ. 7 అనువాక్యముచేత యంత్రములు నూటొకటనియు. యంత్రమనగా అనేకకారణములచే చర్మమునందును మాంసమునందును ఎముకలయందును గ్రుచ్చుకొని మనస్సునకు శరీరమునకు విశేషముగా బాధం చేయు శల్యములను (అనగా ఇనుప

మేకులు ముండ్లు ఎముకలు సీసపుగనలు మొదలగువానిని) బయటికి వెడలదీయుటకు సాధనములైనవి. అందు.

1. స్వస్తికయంత్రములు 24 = Forceps.
2. సందంశయంత్రములు 2 = Tongs.
3. తాలయంత్రములు 2 = Hook-like instruments.
4. నాడీయంత్రములు 20 = Tubular (Syringes, enemas &c.)
5. శలాకాయంత్రములు 28 = Bougies.
6. ఉపయంత్రములు 25 = Minor surgical accessories- (thread, dressing cloth, Lint &c.)

ఈరీతి నూటయొక యంత్రము లారువిధములుగ నాయాచికిత్సల సౌలభ్యముకొఱకు నేర్పరుపఁబడెను.

మఱియు నాయంత్రములు "తాని ప్రాయశో లోహాని భవన్తి; తత్ప్రతిరూపకాణివా తదలాభే" "వ్యాలానాం మృగపక్షిణాం ముఖైర్ముఖాని యంత్రాణాం ప్రాయశః సదృశాని. తస్మాత్సామాన్యా దాగమాదుపదేశాదన్యయ స్త్రిదర్శనా ద్యుక్తితశ్చ కారయేత్" ఆయంత్రములు శాస్త్రప్రకారముగను ఆచారపరంపరగను వ్యాలము మృగములు పక్షులు మొదలగు వానిముఖముల యాకృతినిం బోలినవిగను, ఇనుము మొదలగు లోహములతోఁగాని వానికి ప్రతిరూపకములగు దంతములు కొయ్యలు మొదలగు వానితోఁగాని చేయవలెననియు "సమాహితాని యన్త్రాణి ఖరశ్లక్ష్ణముఖానిచ। సుదృఢాని సురూపాణి సుగ్రహాణిచ కారయేత్" అనువాక్యముచేత గఱుకుగల్గినను నున్ననైన ముఖములుగలవిగను, బలముగలవిగను, చూచుటకందముగను,

పట్టుకొనుటకు సుఖకరముగను యంత్రముల నిర్మాణము జేయవలెనని తెలియవచ్చుచున్నది.

స్వస్తికాదియంత్రములప్రమాణము. "స్వస్తికాని అష్టాదశాంగుల ప్రమాణాని సింహవ్యాఘ్రవృకతరక్షు......ముఖాని మసూరాకృతిభిః కీలకైరవబద్ధాని, మూలేఽఙ్కుశవదావృత్తవారాఙ్గాణ్యస్థివిలిష్ట శల్యోద్ధరణార్థముపదిశ్యన్తే" స్వస్తికయంత్రములు పదునెనిమిది యంగుళముల పొడుగును, సింహము, ఎలుగుగొడ్డు, పిల్లి మొదలగువాని ముఖములంబోలిన ముఖములను గలవిగను, చిరుసెనగబద్దవలెనుండెడి కీళ్ళతో బంధింపఁబడినవిగను, మొదళ్లయందంకుశమువలె వంగినవిగను ఉండవలెను.

ఇట్టి యీయంత్రములను ఎముకలయందు గ్రుచ్చుకొనియున్న ఇనుపముకలు మొదలగు శల్యములందీయుటకై యుపయోగించవలెనని తెలుపుచున్నది. స్వస్తికాదియంత్రములవలెనే సందంశయంత్రము లాఱంగుళముల పరిమితిగలవిగను, మాంసము, సిరలు, నరములు, వీనియందు దిగుబడుకొన్న శల్యముల నాకర్షించుట కుపయోగింపవలెననియు చెప్పంబడెను.

నాడీయంత్రము లనేకప్రకారములైనవిగను, ఏకముఖ ఉభయముఖములు గలవిగను, స్రోతోమార్గములు పట్టునంతటి లావుగలవిగను, స్రోతస్సులయందు గ్రుచ్చుకొనియున్న శల్యములను గ్రహించుట స్రోతోరోగములను జూచుట మొదలగు నాయాకార్యముల కనుకూలములుగ [illegible] ఉండవలెనని బోధించుచున్నది.

తాలయంత్రములు. పన్నెండంగుళములు పరిమాణముగలవిగను చేపలయొక్క పొలుసులవలె నుండునట్టి కొనలు గలవిగను నిర్మితములై చెవులయందు ముక్కునందుగల శల్యములు వెలికిఁదీయుటయందు వినియోగింపఁబడునవియు గోచరమగుచున్నది.

శలాకాదియంత్రములయొక్కయు, ఉపయంత్రములగు దారములు, తంత్రులు, చర్మములు, నారలు, బట్టలు, క్షారములు మొదలగు వానియొక్కయు పరిమితి మొదలగునవి వివరముగఁ జెప్పఁబడెను. మఱియు,

"స్వబుద్ధ్యా చాపివిభజేద్యన్త్రకర్మాణి బుద్ధిమాన్,
అసంఖ్యేయ వికల్పత్వాత్ శల్యానామితి నిశ్చయః"

అను ప్రమాణము ననుసరించి శల్యములస్థితి సంఖ్యాతీతమగుటచేత ననుభవజ్ఞుండును బుద్ధిమంతుండు నగు వైద్యుండు ఆయా సమయోచితములననుసరించి యంత్రకర్మల నేర్పఱచుకొనవలెనని చెప్పియుండుటచేత యంత్రములచేఁ గలుగుదోషములు మొదలగునవి రాకుండునట్లును యంత్రప్రక్రియలయందు మిక్కిలి సౌలభ్యమును క్రియాకుశలతయును సూచించుచున్నది.

శస్త్రములు. "వింశతి శ్శస్త్రాణి తద్యథా"

1. మండలాగ్రము
2. కరపత్రము

Knife, saw for incising and scraping.

| | |
|---|---|
| 3. వృద్ధిపత్రము<br>4. నఖశస్త్రము<br>5. ఉత్పలపత్రము<br>6. అర్ధధారము<br>7. ముద్రిక | Razor, nail clipper lancet &c., for incising & excising. |
| సూచి A | |
| 8. త్రికూర్చకము<br>9 కుశపత్రము<br>10. ఆటీముఖము<br>11. శరారీముఖము<br>12. అన్తర్ముఖము | Needle, trocar, scissors &c. for exudating and secreting. |
| 13. కుఠారిక<br>14. ఆర<br>15 వేతసపత్రక<br>16. వ్రీహిముఖము | Axe, awl, knife needle, &c. for puncturing. |
| సూచి B | |
| 17. బడిశము<br>18. దంతశంఖు | Hook or angle; dental pincers for extracting solid bodies. |
| 19. ఏషణి | Probe or director for probing. |
| 20. సూచి | Needle for suturing. |

ఈరీతిగ సుశ్రుత సూత్ర 8 అధ్యాయమున మండలాగ్రాదిశస్త్రములు యిరువదియని చెప్పంబడెను.

శస్త్రస్వరూపము. మఱియు వాగ్భటమున ఆశస్త్రములే "షడ్వింశతి స్సుకర్మారైర్ఘటితాని యథావిధి । శస్త్రాణి రోమవాహీని బాహుల్యేనాంగులాని షట్ । సురూపాణి సుధారాణి సుగ్రహాణిచ కారయేత్ । అకరాలాని సుధ్మాత

సుతీక్ష్ణావర్త్రితేఽయసి । సమాహితముఖాగ్రాణి సిలాం భోజ
చ్ఛవీని చ । నామానుగతరూపాణి సదాసన్నిహితాని చ ।
స్వమానార్థ చతుర్థాంశఫలాన్యేకైకశోఽపి చ । ప్రాయో
ద్విత్రాణి యుంజీత తాని స్థానవిశేషతః” అను ప్రమాణ
ములచేత శస్త్రములు యిరువదియాఱు విధములనియు అవి
విధ్యుక్తప్రకారమున బాగుగా కాచఁబడిన మంచి ఉక్కులో
సుప్రసిద్ధులగువారిచేఁ జేయఁబడినవిగను, రూపమునందు
మిక్కిలి మనోహరముగను, మంచిపదును గలవిగను, రోమవా
హినులుగను, పట్టుకొనుటకు రమ్యముగను, వంకరలులేనివి
గను, చక్కనిముఖములు మొదళ్ళుగలవిగను, నల్లకలువలవలె
తళతళయను మెఱుఁగుగలవిగను ఆయాపేరులకుఁదగినయాకార
ములుగలవిగను, వాని ప్రమాణములలో సగముగానినాలవవం
తుగాని వాడిగలవిగను, దైర్ఘ్యముచేత నాలుఁగంగుళముల పొడవు
గలవిగను, ఒక్కొకరకములో రెండుమూఁడుగలవిగను నుండ
వలెనని తెలియుచున్నది.

ఇటులశస్త్రములరీతియు, ఆకృతియు, కాంతియు, కొలఁత
మొదలగునవియు వివరముగ వర్ణింపఁబడెను.

పదునుయొక్క భాగము స్వరూపము పరిమితి.

“తత్ర ధారా భేదనానాం మాసూరీ, లేఖనానా మర్థమాసూరీ, వ్యధనానాం విస్రావణానాంచ కైశికీ, ఛేదనానామర్థకైశికీతి.” భేదనకర్మయం
దుపయోగించెడు శస్త్రములకు పదునైన కొనదేలు నసగిబడ్డ

ప్రమాణముగను, లేఖనకర్మయందుపయోగించదగు శస్త్రముల యొక్క—పదును సరిగాన చిరుసెనగబద్దలో సగముండవలెననియు, గ్రుచ్చుటకును స్రవింపఁజేయుటకును ననుకూలములగు శస్త్రములయొక్క—కొనలు వెంట్రుకవలె నుండవలెననియు, ఛేదనయోగ్యములగు శస్త్రములయొక్క—పదున్నసరిగాన వెంట్రుకలో సగభాగముగలవిగనుండవలెననియుఁ దెలియవచ్చుచున్నది.

పాయనసంస్కారము. "పాయనముసుఁగా, (Tempering and sterilisation) పా, పానే అనుధాతువునలన బోధ్యమగు నర్థముచేత శస్త్రములను నిప్పులోఁగాచి క్షారద్రవ, తైల, ఉదకములయం దుంచుట, లేక క్షారద్రవ తైల ఉదకములయందు శస్త్రములనుంచి బాగుగఁ గాచుట, యని తెలియుచున్నది. ఛేదనాదిక్రియలఁ జేయునపుడు ఆయా యవయవ ప్రదేశములను మాంసాదివస్తువుల ననుసరించి భిన్నభిన్న శస్త్రముల నుపయోగింపవలెననియు; అట్లుపయోగించునపుడు శస్త్రములను "పాయన" అను సంస్కారమును జేయవలెననియు నాపాయన సంస్కారముచేత శస్త్రములకు కఠినత్వమొదలగు గుణములే కాక కర్మలయందు విశేషాకృష్టి యను గుణముఁ గలుగుననియు చెప్పఁబడెను.

"తేషాం పాయనా త్రివిధా క్షారోదకతైలేషు; తత్ర క్షారపాయితం శరశల్యాస్థిచ్ఛేదనేషు, ఉదకపాయితం మాంసచ్ఛేదనభేదనపాటనేషు, తైలపాయితం సిరావ్యధనస్నాయుచ్ఛేదనేషు"

క్షారపాయనముచేత బాణములు శల్యములు అస్థి ఛేదన కర్మలయందు సౌకర్యమనియు, ఉదకపాయనముచేత మాంసముయొక్క ఛేదనమందును పాటనమందును సౌకర్యమనియు, తైలపాయనముచేత సిరలయొక్కయు స్నాయువులయొక్కయు ఛేదనమునకు హితమనియు, శస్త్రములకు పాయనము మూడు విధములుగ విభజింపబడెను.

ఈరీతిగ పాయనసంస్కారము చేయుటచేత శస్త్రముల కుండగల దోషములు పోవుటయే కాక కర్మలయందు సౌకర్యమును, ఆధునిక శస్త్రవైద్య లోకమునందున్న క్రిమిజాలనాశకము కూడ సూచించుచున్నట్లు తెలియుచున్నది.

ఇరువది విధములగు శస్త్రములకు కర్మలయందు వినియోగము

మండలాగ్రకరపత్రములు ఛేదన లేఖన కర్మలయందును, వృద్ధిపత్ర నఖశస్త్ర ముద్రిక ఉత్పలపత్రిక అర్ధధారలు ఛేదన భేదన కర్మలయందును, సూచి కుశపత్ర ఆటీముఖ శరారీముఖ అంతర్ముఖ త్రికూర్చకములు స్రావింపజేయు కర్మలయందును, కుఠారికా వ్రీహిముఖ ఆర వేతసపత్రములు వ్యధనకర్మయందును, బడిశ దంతశంకువులు ఆహరణకర్మయందును, ఏషణులు ఏషణ అను లోపన కర్మలయందును, సూచులు కుట్టుటయందు నుపయోగింపవలెనని తెలుపబడుచున్నది.

ఇట్లు శస్త్రముల యాకృతియు కర్మసౌకర్యమును వాని వినియోగమును విపులముగ వర్ణింపబడెను.

శస్త్రచికిత్సా నాభ్యాసము. సుశ్రుత. చికిత్స. అ 14.

“ బద్ధగుదే పరిస్రావిణి చ స్విన్నాభ్యక్తస్యా ధో నాభేర్వామతశ్చతురంగుళమపహాయ రోమరాజ్యా ఉదరం పాటయిత్వా చతు రంగుళప్రమాణాని ఆంత్రాణి నిష్కృష్య నిరీక్ష్య బద్ధగుదస్య ఆంత్రప్రతిరోధకరం అశ్మానం వాలం వాఽపోహ్య మలజాతం వా తతో మధుసర్పిర్భ్యామభ్యజ్య ఆంత్రాణి యథాస్థానం స్థాప యిత్వా బాహ్యం వ్రణముదరస్య సీవ్యేత్ ” బద్ధగుద (Intestinal Obstruction) పరిస్రావి (Intestinal perforations) యను నుదరరోగములందును స్వేద స్నేహాభ్యంజన కర్మలనాచరించిన పిదప రోగియొక్క బొడ్డుక్రింద రోమరా జికి నడుమప్రక్క నాలుగంగుళములు విడచి పొట్టకోయవలెను. చీల్చి (Opening of the abdomen) కోసినతరువాత ఆంత్ర ములను నాలుగంగుళములు మాత్రము వెలికిలాగి (Pulling out only 4 inches of the intestines) ఆంత్ర ములయందు ప్రతిరోధకములగ నుండునట్టి రాళ్ళుగాని వెండ్రుకలను గాని చక్కగా పరిశోధించి యనంతరము ఆంత్రములను (Opening the intestines) శోధనపూర్వకముగ రాళ్లను వెండ్రుకలను వెలుపటకు దీసి లేక ప్రతిరోధకముగనుండు మలమును గాని వెలికి దీసి పిదప శస్త్రకర్మవిదులు గాయమును తేనెనెయ్యి దట్టించి వ్రణహారము చేసి నెయ్యితో నా ఆంత్రములను జక్కగా పూసి మెల్లగా బొజ్జలోపల ఆ ఆంత్రములను స్థలమునందే యుంచి

నుంచి పుండుతోఁగూడిన చీల్పఁబడిన ఉదర చర్మమును సూచి శస్త్రముచేతఁ గుట్టవలెను.

ఇదేరీతి పరిస్రావి యనునుదర రోగమునందుగూడ "శల్యముద్ధృత్య అంత్రస్రావాన్ సంశోధ్య తచ్ఛిద్రాంత్రం సమాధాయ కాలపిపీలికాభిః దంశయేత్; దష్టే చ తాసాం కాయానపహరేత్ నశిరాంసి. తతః పూర్వవత్ సీవ్యేత్. సంధానంచ యథోక్తం కారయేత్" అని చెప్పినట్లు అంత్రములను బైటికి వెడలించి ఆహారములగలసి లోపలఁ బ్రవేశించిన రాళ్లు గోళ్లు మొదలగు శల్యములను బైటికిఁదీసి చిల్లులుపడి కాఱుచుండెడి అంత్రమును బాగుగ శోధనచేసి చిల్లులతోఁ గూడిన ఆ అంత్రము నెప్పటిస్థలముననుంచి అంత్రమునందు గల రంధ్రసామాన్యము కఱచుకొని యుండునట్లు పెద్దగండు చీమలను దెచ్చి ప్రతిరంధ్రమునకును ఒక్కొక చీమను కఱపించి యాచీమలు కఱచుకొనినతోడనే వానితలలు దక్క తక్కిన శరీరములను తీసివేయవలెను. అనంతరము బద్ధగుదమునందు చెప్పిన ప్రకారము నుదరమును కుట్టవలెను.

### అక్రమ ప్రసవములయందు శస్త్రకర్మ

### (Operations in preter-natural labours.)

( వాగ్భటము. శారీర. అ 2. )

"హస్తపాద శిరోభిర్యో యోనిం భుగ్నః ప్రపద్యతే
పాదేన యోనిమేకేన భుగ్నోఽన్యేన గుదంచ యః॥
విష్కంభో నామ తే మూఢాః శస్త్రదారణమర్హతః॥

మండలాంగులి శస్త్రాభ్యాం తత్ర కర్మ ప్రశస్యతే
వృద్ధిపత్రం హి తీక్ష్ణాగ్రం న యోనావవచారయేత్ ”

గర్భాశయమునందలి శిశువుయొక్క చేతులు పాదములు శిరస్సు వివిధకోణములయందు మరస్థానసముఖముగను బొందుటచేతను, లేక ఒకకాలుమాత్రము నిర్గమద్వారము నుండి బయలు వెడలుటచేతను విష్కంభమను మూఢగర్భ సంజ్ఞను బొందిన శస్త్రకర్మకు నర్హమైనదనియు; అట్టి శస్త్రకర్మ క్రూరమగు వృద్ధిపత్ర తీక్ష్ణాగ్రములను శస్త్రములచేతఁగాక మండలాగ్రమనెడి శస్త్రముచేత శస్త్రకర్మ నాచరింపవలెననియు సూచితమగుచున్నది.

మఱియు “పూర్వం శిరః కపాలాని దారయిత్వా విశోధయేత్ । కక్షోరస్తాలుచిబుక ప్రదేశేఽన్యతమే తతః । సమాలంబ్య దృఢం కర్షేత్ కుశలో గర్భశంకునా । అభిన్న శిరసం త్వక్షికూటయోర్గండయోర్వాపి” ముందట శిరస్సంబంధమగు కపాలమును చీల్చి బహిః ప్రదేశమునకుఁదీసి శోధింపవలెను. పిదపఁ గుత్తుకయగు వక్షస్థ్యము చంకలు, ఎదురురొమ్ము, గడ్డము మొదలగు ప్రదేశములలో నర్హమైనదానిని గర్భశంకువను యంత్రము నుపయోగించి యాయా యవయవములను బైటికిఁ దీయవలెను.

శిరస్సును ఛేదింపనప్పుడు శిశువుయొక్క యక్షికూటమున గర్భశంకును ఉపయోగించి వెలికిఁదీయవలెను. మఱియు

“బాహుం ఛిత్వాఽంసస_క్తస్య వాతాధ్మానోదరస్య చ। విదా
ర్య కోష్ఠ మంత్రాణి బహిర్యా సంసిరస్య చ । కటీస_క్తస్య
తద్వచ్చ తత్కపాలాని దారయేత్ ” భుజ శిరస్సు లడ్డుపడి
వాతము చేఁబొట్టయుబ్బి యుండునప్పుడు బాహువులను దెగనఱికి
కడుపును పేగులనుజీల్చి వెలికిఁదీయవలెననియు ; నడుమునకు
తగులుకొన్న యెడ తొడలను నఱికి ఆ తుంట్లను [illegible]
వెలికిఁదీయవలెననియు బోధితమగుటయే గాక “యద్యద్వాయు
వశాదంగం సజ్జేద్గర్భస్య ఖండశః । తత్తచ్ఛిత్వాహరేచ్ఛేషం
రక్షేన్నారీంచ యత్నతః ॥ అప్రకమప్రసవము లగునపుడు వాతముచే
నేయేభాగము నిర్గమనద్వారనిరోధము జేయునో ఆయా
భాగమును తునకలు తునకలుగా నఱికి బైటికిఁదీసి ప్రయ
త్నముచే గర్భిణిని సంరక్షింపవలెననియు బోధితము.

శస్త్రచికిత్సల కనుకూలమగు యంత్రములు, శస్త్ర
ములు, క్షారములు మొదలగునవి వివరముగఁ జెప్పుటచేతను;
వానివాని స్వరూపములను భేదములు మొదలగువానిని నిరూ
పించుటచేతను, శస్త్రచికిత్సలకు నావశ్యకములగు సామ
గ్రుల నన్నింటిని శస్త్రకర్తకుఁ బూర్వమే సిద్ధము చేసికొని
యుంచవలెనని సుశ్రుత సూ॥ 8 అధ్యాయము బోధించుట
చేత నికాలము వారలవలెనే పదార్థములనన్ని నొకచోటికిఁ
జేర్చియుంచుకొనునటుల తెలియవచ్చుచున్నది. అటుల గ్రహింప
బడిన యంత్రశస్త్రాది సామగ్రులను ఆయుశ్శాస్త్ర భేదముల

చేత నాయుర్వేద శస్త్రములను యంత్రములను ఉపయోగించుట ల
సనెడి విధులెఱుఁగమిచే వాని వాని సంపూర్ణజ్ఞానము ధన్వంతరిని చేత
నేర్పాటుచేయఁబడినట్లు చెప్పఁబడియున్నది.

మఱియు సుశ్రుతాచార్యులు గ్రంథములందు వ్రాసియుంచిన
శస్త్రకర్మను ఔషధము (సమరమునందలి) శస్త్రకర్మను విచా
రించినయెడల సహస్ర సంవత్సరములకు పూర్వమే శస్త్రచికిత్సావిశా
రదులు మన దేశమునందుండిరని స్పష్టమగును. కేవల పాశ్చాత్య
ప్రదములుగా నున్నట్లు తోచదు. మఱియు నాశస్త్రచికిత్సా
లలోనొకటి

1. రాచపుండ్లు Carbuncles.
2. అశ్మరి Stone in the bladder.
3. అర్శోరోగము Piles.
4. అంతర్విద్రధులు { Abcess in the liver, intestines, heart &c.
5. నేత్రరోగములు Eye diseases.
6. గళరోగములు Thorat diseases.

మొదలగు వానియందు వారికిఁగల శస్త్రచికిత్సా నైపుణ్య
మునుజూపుచు గడచిన రెండువేల సంవత్సరములకుఁ బూర్వమే
యింతటి యంత్రశస్త్రసామగ్రితోఁ జికిత్సాసౌకర్యమున్నది
యాయంత్ర శస్త్రసామగ్రులలో భేదములుకల్పించి తనకనుకూ
లముగ శస్త్రకర్మయందు ననేకవిధములు నిర్ణయించి శస్త్ర
కర్తలు నాటినుండి ప్రబంధములకు మేలుచేయుచుండిరి

నిక్కాలవువారలకు మిగుల నాశ్చర్యమనుటకు సందేహమే మియు లేదు.

ఆకులు అలములచేత మాంసములను గాపాడుకొను చుండిరను చరిత్రకారు లుద్ఘోషించు నాయనాగరిక కాలముననే మన ఆర్యులు శస్త్రచికిత్సలయందు నిక్కాలను శస్త్రచికిత్సల కన్న నున్నతస్థానము నందినట్లు పైవాక్యముల నెఱుంగందగు.

మఱియు శస్త్రయంత్రాది సామగ్రులచేతను శస్త్రకర్మల యందలి నిపుణతచేతను గూడికొనియున్న ఆయుర్వేదశస్త్ర చికిత్స లేలు ష్టములుగాక క్రమముగం బరంపరలచే లక్ష్యలక్షణ ములతో నింతకాలమునకు ననుసరింపంబడియుండి వచ్చిన యెడల నవియెంతటి మహోన్నత పదవియందివ్వసుండునో చెప్పంజాల.

మఱియు సుశ్రుత సూత్రస్థానమందలి. 17. 18. 20. 21. 22. 23. 24. 25. 26. 27. అధ్యాయములను చరక మున చికిత్స 13 వ అధ్యాయమును. వాగ్భటసూత్ర. 26. 27. 28. 29. 30. అధ్యాయములను ఒకసారి అయినను చూచిన పురుషుడు ఆర్యులకు శస్త్రచికిత్సయందు ప్రవేశము లేదను బుద్ధిమాలిన్యమును నిశ్చయముగ విడనాడం గలడని దృఢముగ జెప్పంగలను.

ఇట్లు సమగ్రమగు ననాది శస్త్రచికిత్సల నన్నిటిని జుగుప్సాకరములని తలంచి యన్యాయముగ నిరతురకుత్సులగు మంగలులపాలుచేసిన మనబుద్ధి నైచిత్ర్యమున కేమనవచ్చును!

రసశాస్త్రము, ప్రయోజనము. మఱియు నాగార్జున ప్రాచీన విద్వాంసులు చికిత్సాశాస్త్రమునకు సహాయకముగ వేఱొక రసశాస్త్రమునుగూడ సమగ్రముగ నాగార్జునాది మహర్షులచే విరచితములగు "రసార్ణవ రసరత్నసముచ్చయ రసేంద్రసారము" మొదలగు గ్రంథములన్నియు తాంత్రికయుగమున నాగార్జునుని తరుయందున్నట్టి వైద్యశాస్త్రములు నుండి వ్రాయబడియున్నవి. ఆ తాంత్రికుల యొక్క ప్రతిపాదితము గ్రంథములో కొన్ని భాగములు కేవలయోగ నిర్వర్త్యములైనవి సాధనముల కొఱకే ప్రపంచానుభోగ్యములును, మహాద్వైత ప్రాప్తి హేతువులును గు వజ్రకాయార్థ రత్నములయొక్కయు సువర్ణము యొక్కయు నిర్మాణమును ఔషధముచే స్వస్థపరచిన పిమ్మట సుఖానుభవానంతరము శాశ్వతముగు పరసుఖమునుగూడ మార్గదర్శియగు నాసావన పద్ధతియున్నది. లోహసిద్ధి దేహసిద్ధిగాదే నొంగియుండినయు దానంచేసి జీవన్ముక్తి గల్గుననియు సిద్ధాంతీకరించిరి.

రసశాస్త్రము.

1. రసఖండము = Chemistry.
2. చికిత్సాఖండము = Treatment with metals and their preparations.
3. రసాయనఖండము = Science of Reguvoration.
4. మంత్రఖండము = Science of Charms, Talismans, Incantations.
5. వాదఖండము = Alchemy.

అను నైదువిధములుగ రసశాస్త్రము విభజింపబడెను.

రసఖండము.—ఔషధములు ద్రావకములు మొదలగు

ఖనిజపదార్థములు, బంగారు, వెండి, ఇనుము మొదలగు లోహములు, వజ్రములు, వైడూర్యములు, ముత్యములు, మొదలగు రత్నములు, వీనియొక్క యుత్పత్తి భేదములు, స్వరూపము, మొదలగు వానిని వర్ణించుచుండెడి పదార్థములు చికిత్సాయోగ్యములగునట్లు వానిని

1. శుద్ధి = Purification.
2. మారణ = Oxidisation.
3. సత్వపాతన = Extraction of Metals.
4. ద్రుతులు = Liquid extractions.

అను నాలుగువిధములైన పరిణామములను, శోధనమారణాదుల కావశ్యకములగు యంత్రములు మూసలు మొదలగువానిలక్షణములను, వానిపరిభాషలను బోధించు భాగము.

చికిత్సాఖండము—శోధనమారణ సత్వపాతన ద్రుతులచేఁ బరిణామరూపమగు అభ్రక సువర్ణ లోహాదిపదార్థముల చేతను తత్తద్రోగనాశకములగు నౌషధముల బోధించు భాగము.

మంత్రఖండము—మంత్రములచే జ్వరాదిరోగ శమనమును, అపస్మారాది మానసిక రోగనాశమును బోధించు భాగము.

వాదఖండము—వజ్రములు, వైడూర్యములు, పద్మరాగములు మొదలగువానిని నిర్మాణముచేయు విధానమును, బంగారును, వెండిని చేయువిధానమును బోధించు భాగము.

రసాయనఖండమున—ధ్యానసామాన్యమును బోధించెడి ముదిమి రాకుండునటుల తగిన ప్రయోగములను, ఖేచర గమనమున కనుకూలములగు గుటికా ప్రయోగములను, దేహసిద్ధిని, జీవన్ముక్త్యుపాయములను బోధించుభాగము.

ఈరీతి నీఖండములను విస్తరముగ విషయములతో పెక్కు గ్రంథములు వ్రాసియున్నవి.

వైద్యవాదఖండ, మంత్రఖండ, రసాయనఖండములందలి విషయము తెలిసికొన్నవారికి నవీనశాస్త్రములుగ నేఁడు మనమున్న ను ప్రకృతము మానవులచే నవీన విషయములుగాఁ దోచునవి

కృత్రిమవజ్రములు = Artificial diamonds.
జర్మన్ సిల్వర్ = German Silver.
కన్నడియన్ గోల్డు = Canadian Geld.

ఆకాశయానము మొదలగునవి సృష్టి చేసినట్టి వారు నవీన శాస్త్రజ్ఞులని యెన్నదగు సూచింపఁబడినని తెలియవలెను

తక్కిన రసఖండ చికిత్సాఖండముల విషయము సర్వజన సామాన్యముగ నిర్వాహ్యాంశము. ఈ రసశాస్త్ర విషయములను గురించి డాక్టర్, పి. సి. రాయగారు వ్రాసిన హిందూకెమిస్ట్రీయను పుస్తకమును చూచిన నిది చక్కఁగ విదితము గాఁగలదు.

కాయచికిత్స యొక్క ఔన్నత్యము, ప్రాచీన్యము.

ఆర్యులు చిరకాలమునకు పూర్వమే, చికిత్సా శాస్త్రమున మిగుల ఖ్యాతిగాంచిరనియు అనాదిత్వోత్పత్తి గలవారనియు పాశ్చాత్య

విద్వాంసులైన వైద్యప్రకాండు లనేకులు వెల్లడించిన యభిప్రాయము లలో గొన్నిటిని సూచించెదను. "లండను కింగ్సు కాలేజిలో నుండు ఎం. డి. యఫ్. ఆర్ అండు యాల్. యస్. ఉపపదధారు లగు ఓ. యఫ్. రాయల్ దొరవారను ప్రఖ్యాత తత్త్వశాస్త్రపండి తులిట్లు సెలవిచ్చిరి: "ఇప్పటి వైద్యశాస్త్ర శాఖలుగానున్న యనేక విషయములను గురించి హిందువు లాదికాలమునందే యనేకవిధములగు చికిత్సలను ప్రయోగములతోఁ గనిపెట్టిరని కూడఁ జూపఁజాలిన హిందువుల నైపుణ్యమును వారిశాస్త్రము యొక్క ప్రాచీనతయు, అనాశ్రితోత్పత్తియుఁ దెలుపుచున్న వని నాయభిప్రాయము ". మఱియు, ప్రొఫెసర్, హొరేస్ హొరామన్ విల్సన్, సర్, హంటర్ విలియం. కర్నల్ క్లార్కు ఐ. యమ్. యస్, సర్జను జనరల్. కలకత్తా. కర్నల్ కింగు. ఐ. యమ్. యస్, సర్జను జనరల్. బర్మా. మొదలగు పాశ్చాత్య వైద్యపుంగవులు కూడ స్తుతించుచుండు సవకాశమును బొందిన యాయుర్వేద చికిత్సాశాస్త్రము ఇతరశిల్పశాస్త్రా దులవలెనే యనేక కారణములచేత క్రమక్రమముగ క్షీణిం చుచువచ్చెను.

అట్లు క్రమక్రమముగ క్షీణించుచు వచ్చినను చికిత్సా శాస్త్రమనునది యితరతర్కవ్యాకరణాది శాస్త్రములవలెగా ప్రాణ సామాన్యమునకును నాధారభూతమగు శరీర సంర క్షణమునకత్యావశ్యకమైనదగుటచేత లుప్తదశనుబొందుచున్న దైనను ఆర్య విద్యలయందు ప్రేమకల కొందఱగు దేశీయుల

చేతను నానాకాలములయందును ప్రభువులచేతను నానా కాలముల గొంత గొంత గ్రంథరచనలొదవె. గావున నీ వైద్య విజ్ఞానమునకు నిట్టి పోషకత్వములొసఁగినను మాంద్యము కలుగజాలనది.

ఆయుర్వేదో జ్జీవనము. ఈరీతి క్షీణదశయందున్న యాయుర్వేద చికిత్సాశాస్త్రము శ్రీమన్మహారాజ్ఞి శ్రీ శ్రీ శ్రీ శ్రీవిక్టోరియా చక్రవర్తిని గారియొక్క రాజ్యారంభ కాలము నుండి శ్రీవారి గారి రాజ్యతంత్రాధి ప్రభువులచే నానా కాలములయందును సంస్కృతవిద్యల నభివృద్ధి చేయుటచేతను, ఆయుర్వేద చికిత్సా శాస్త్ర విద్యాభ్యాసము చేసిన కలకత్తానగర వాస్తవ్యులగు నాయుర్వేద చికిత్సక శిరోమణులును విఖ్యాతి బొందిన శ్రీశ్రీ భిషగ్వరులగు గంగాధర కవిరాజ దుర్గాప్రసాద సేన కవిరత్నమును, ఆయుర్వేద విజ్ఞాన కవిరాజ విజయరత్న సేన కవి రంజనులగారిని మహామహోపాధ్యా యులను రాజకీయ గౌరవపదమును బొందుటచేతను తిరుగ నాయుర్వేదమునకిప్పటి వైభవస్థితి కలుగుటకు అవకాశము కలిగినది.

మఱియు 775 [illegible] సంవత్సరమునను బాగ్దాదు అరబ్బు వారు సుశ్రుతము, చరకము, మాధవనిదానము, అను విఖ్యాత వైద్యగ్రంథములను వారి యరబ్బీభాషయందు మునుపే పరి వర్తన చేసిరియు, వానినుండి గ్రీకుదేశీయులు వారి [illegible] భాష మార్చుకొనిరియు నానారు [illegible]. రాజులు [illegible]

విల్సన్ దొరవార్లచే దేశోపకారమునకై వ్రాయఁబడిన చరిత్రలవల్లఁ దెలియుచున్నటులనే యిక్కాలపు శాస్త్రాభిమానులగు మహనీయులు నాయుర్వేదీయ గ్రంథములను బెంగాళి, హిందూస్థాని, మహారాష్ట్ర, ఆంధ్ర, కర్నాట, ద్రావిడాది దేశభాషలలో భాషాంతరీకరించుటయేగాక నాంగ్లేయభాషయందుఁగూడ భాషాంతరీకరింపఁబడి పెక్కుగ్రంథములు ముద్రితములై యుండుటచేతఁ గేవలభరతఖండవాసులకేగాక ఇంగ్లండు మొదలగు దేశీయులుకూడ దెలిసికొనుటకు అవకాశమైనది.

కలకత్తారాజ్యమున నాయుర్వేదాభివృద్ధి.

ఈవిధముగ నభివృద్ధికివచ్చుచున్న యాయుర్వేదీయ చికిత్సలను బంగాళాదేశమునందు గత వత్సరమునఁ గీర్తిశేషులైన వారగును ఆయుర్వేద నిధియనం బరగు వారునగు మహామహోపాధ్యాయ కవిరాజ ద్వారకానాధసేన్ కవిరత్నముగారి నాతోడ్గురువర్యులును, సర్వతంత్రస్వతంత్రులును, చరకచతురాననులని ఖ్యాతిగాంచిన శ్రీగంగాధరకవిరాజులవారు వంగదేశమున నవతరించి చరకసుశ్రుతాది గ్రంథములకు చక్కని వ్యాఖ్యానములు రచించి దేశమునకు మహోపకారము జేసిరి. మఱియు శాస్త్రసామాన్యమున వారికింగల యసమానపాండిత్యముచేత తర్క వ్యాకరణ సాంఖ్య ధర్మశాస్త్రాదులకుఁగూడ వ్యాఖ్యానములు రచించి శాస్త్రసామాన్యమును శిష్యులకు బోధించిరి. ముఖ్యమగు శాస్త్రమగు నాయుర్వేదశాస్త్రమును ఇక్కాలపు ఆయుర్వేద మహోప

దేశములని ఖ్యాతిగాంచిన శ్రీ మహామహోపాధ్యాయుల వార్లకును, రాజేంద్ర కవిరాజ మొదలగు వార్లకును లక్ష్య లక్షణములుగ బోధించుటచేతను వారి శిష్యపరంపరలనుండి బంగాళాదేశమునందును నా ప్రాంత దేశములయందును నాయు ర్వేదము వ్యాపించుట సశాఖముగలెగ యున్నతస్థితికి వచ్చు చున్నయది.

బొంబాయి రాజ్య మున నాయు ర్వేదాభివృద్ధి.

బొంబాయియందుఁ గడచిన 13 సంవత్సర ములుగ భారతభూషణ ఆనరేబిల్ డాక్టర్. సర్. బాలచంద్రకృష్ణ కే. టి. యల్. యమ్. జే. పి, డాక్టర్. దేశముఖ్, యమ్. డి. డాక్టర్. పోపట్ రాం. యల్. యమ్. యస్. జే. పి. మొదలగువారలచే నొకయాయు ర్వేద విద్యాలయము స్థాపింపఁబడి యందు లక్ష్యలక్షణ పుర స్సరముగ నాయుర్వేదమును బోధించుటకు శేషముగ పాశ్చాత్య చికిత్సలయందలి యనాటమీలోనగు భాగములనుగూడఁ జేర్చి బోధించుటవలన నాయుర్వేదప్రచారము బొంబాయియందును నా ప్రాంత్యములయందును వ్యాపించుచున్నది.

మఱియు నీ యాయుర్వేద విద్యాలయమున నుత్తమ పరీక్షయందుత్తీర్ణులైన వారిలోఁ గొందఱగు స్వదేశ సోదరీ మణులుకూడ నుండుటచే నాయుర్వేద ప్రచార మధికముగ నున్నదని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు.

మఱియు నీ యాయుర్వేదము నింక నెక్కుడుగ వ్యాపింపఁ జేయవలెనని బద్ధకంకణులైన డాక్టర్ సర్. బాలచంద్ర కృష్ణకేళిగార్లయొక్కయు, ఆయుర్వేదమహోపాధ్యాయ శంకరదాజి శాస్త్రిపదెగార్లయొక్కయు, ప్రోత్సాహ బలముచేతను బొంబాయినగర సమీపమునందు గోదావరీమహానదికి జన్మస్థానమనఁదగిన పంచవటీ క్షేత్రమను ప్రసిద్ధి వందిన నాసికపురమునందు శ్రీశ్రీశ్రీ దర్భాంగ సంస్థానాధీశులగు మహసాగబిల్ రామేశ్వర సింగు మహారాజుల వారియాధిపత్యము క్రిందను శ్రీశ్రీశ్రీ బరోడామహారాజులవారిపరిపోషణము ననుసరించిన శ్రీసయాజీ ఆయుర్వేద విద్యాపీఠమను నొక మహాసభను స్థాపించి యీ సభాముఖమున నాయాప్రాంతముల నాయుర్వేద వైద్యులకును వైద్యమునకును మిగుల ప్రోత్సాహము చేయుటచేత నాయుర్వేద చికిత్సలు శాస్త్రమునకూడ బొంబాయియందును మధ్యరాష్ట్రమునందును శాఖోపశాఖలుగా నల్లుకొనుట కవకాశమైనది.

చెన్నరాజధాని యందలియాయుర్వేదాభివృద్ధి.

చెన్నపురియందు శ్రీకన్యకాపరమేశ్వరీసభా సదరు 12 సంవత్సరములను పూర్వమాయుర్వేద వైద్యశాలను 7 సంవత్సరములకు పూర్వమాయుర్వేదకాలేజిని స్థాపించి యిప్పటి రోగార్తులకు రోగ పరిహారమును జేయించుటయేకాక పంజాబ్ బెంగాల్ హైదరాబాద్ మైసూరు మలబారు మొదలగు దూరదేశములనుండి

వచ్చి విద్యాభ్యాసము చేయు విద్యార్థులకు విద్యార్థి వేతనము లొసంగి యాయుర్వేదమును అభ్యసించుట కుత్సాహపూర్వకముగ బోధించుటకు తోడు డాక్టర్. శ్రీరంగాచారి నేటి ముదలియార్. ఎల్. ఆర్. సి. పి. అండు ఎస్. గ్లాస్గో, ఎం. డాక్టర్ ఎమ్. వెంకటసామినాయుడుగారు, ఎమ్. బి. సి. ఎమ్. గ్లాస్గొ గార్లయు సాహాయ్యముచేత నాంగ్లేయ చికిత్సయందలి యనాటమి, ఫిజియాలజి, మిడ్వైఫరి, మెటీరియా మెడికా, సర్జరీ, కెమిస్ట్రి, ఫిజిక్సులలోఁ గూడ నాయుర్వేద విద్యాదానము చేయించుటచేతను, ఆనరబిల్ జస్టిస్. వి. కృష్ణసామయ్యర్. బి. ఎ, బి. ఎల్, గారు చెన్నపురిలో శాఖాభూతమగు మైలాపూరునందు నాయుర్వేద వైద్యశాల పాఠశాలలను స్థాపించి చికిత్సాదాన వైద్యదానములఁ జేయుటచేతను చెన్నరాజధానియందు నాయుర్వేదము వ్యాపించి పలుదెసల పల్లవించు చున్నది.

కేరళదేశమున నాయుర్వేదాభివృద్ధి.

మలయాళదేశమునందలి అనంతశయనము, కొచ్చి, కొల్లంగోడు మొదలగు సంస్థానాస్థాన వైద్యవరులచేతను ఆయా సంస్థానాధిపతుల చేతను నిరువదివత్సరములకుపూర్వము "ఆర్యవైద్యసమాజము" అను నొక వైద్యసభ స్థాపింపఁబడి దానినుండి విద్యాభ్యాసము చేయువార్లకు సాహాయ్యములచే విద్యాదానము చేయుచు సంవత్సరమునకొకసారి యాంత్రాంతిమ పరీక్షలలో ... వి...

మున నాంగ్లవైద్యసామాజకులు చేరి యుత్తీర్ణులగు విద్యార్థుల కుత్సాహజనకమగు బహుమానముల నిచ్చుచు వైద్యవరులకు నమితసంతోషమగునట్లు అనేక విషయముల నుపన్యసించుచు సార్వవైద్యము నభివృద్ధి చేయుచున్నారనుటచేత మళయాళదేశమునందుఁగూడ నాయుర్వేద మభివృద్ధి గాంచుచున్నది.

కర్ణాటదేశమున నాయుర్వేదాభివృద్ధి.

దక్షిణాపథమందలి యార్యవిద్యలకెల్ల ముఖ్యస్థానమని నుతికెక్కిన కర్ణాటరాష్ట్రమునకు రాజధానియైన మహీశూర నగరమున శ్రీ శ్రీ కృష్ణరాజ ఒడయార్ బహద్దర్ జి. సి. యస్. ఐ. మహారాజులుగారు ఇదివరలో సన్నిశాస్త్రముల నుద్ధరింప నుద్దేశించి మహాపాఠశాలను స్థాపించి శాస్త్రసామాన్యముల నభివృద్ధికిఁ దెచ్చినటులే యాయుర్వేదమునుకూడ నభివృద్ధిచేసినదేకాక ప్రకృతము తతోప్యధికముగ నభివృద్ధి చేయఁదలఁచి యందుకై యొక యాయుర్వేదకాలేజీని గతవత్సరమున స్థాపించి యందు విద్యార్థులకు నాయుర్వేద విద్యాభ్యాసముతోపాటు అనాటమి ఫిజియాలజి మొదలగు నాంగ్లేయచికిత్సాభాగముల బోధించి యందుత్తీర్ణులైన వారిచే వారిరాష్ట్రమునందలి కుగ్రామసామాన్యమునఁగూడ నాయుర్వేద చికిత్సాప్రచారమును జేయ బద్ధకంకణులైన శ్రీమన్మహారాజులవారియెడల మనమందఱము కృతజ్ఞతకలవారలమైయుండవలెను! ఆయుర్వేద ప్రచారమునకు మార్గదాయకులైన శ్రీమన్మహీశూర మహారాజు

లుగా నిదివఱకే యీయా సంస్థానాధిపతులుగూడ నానా రాజ్యమున నాయుర్వేదకళాశాలలు స్థాపించి ప్రచారముచేసినచో నాయుర్వేదమతిశీఘ్రముగా సర్వత్ర వ్యాపించుననుట కించిత్తయినను సందేహముగలదా?

సర్వత్రాయుర్వేదాభివృద్ధి.

మఱియు బరోడా, జయపూర్, గ్వాలియర్, ఉదయపూర్, కాశ్మీర్ మొదలగు రాజ్యముల యందు ఆయాసంస్థానాధిపతులచేత సంస్కృతవిద్యాలయము లభివృద్ధిచేయఁబడుచున్నవిగాని యీ యాయుర్వేద శాస్త్రము మాత్రము విద్యార్థులకు బోధింపఁబడుట లేదు. కేవలము శాస్త్రము మాత్ర మభివృద్ధిచేయఁబడుచుండుటయును తెలియవచ్చుచున్నది. కావున బరోడా మొదలగు రాజ్యాధిపతులు లక్ష్య లక్షణ ప్రధానమగు సచికిత్సాశాస్త్రమును లక్ష్యమును బోధింపవలెనుట గమనింపవలయును.

అధికముగనశించిన యాయుర్వేదాంశములు.

చికిత్సాశాస్త్రము కేవల పఠనమాత్రము చేతను కేవలాభ్యాసమాత్రముచేతను కూడ ప్రయోజనము లేకుండగనున్నది. ఇపుడు కేవల ఔషధసాధ్య చికిత్సలుమాత్రము కొంతవఱకు లక్ష్యలక్షణములుగ పరంపరలోనే గానవచ్చుచున్నవి. శస్త్రసాధ్యచికిత్సలకు మాత్రము లక్షణముకొంత తెలియుచున్నను అభ్యాస భాగము కేవలము సుశ్రుతగ్రంథమునందలి చరిత్రమాత్రావశిష్టమైయున్నది. మఱియు ప్రత్యేక స్వతంత్రచికిత్సలని ప్రసిద్ధ

చెందిన, కన్నులు, చెవులు, ముక్కు, గొంతు, మొదలగు శాలాక్య తంత్ర చికిత్సలు లక్షణ జ్ఞానము కొంతయుండినను అభ్యాసపరంపర సుప్రసిద్ధుండగు ఆవిదేహ మహారాజుగారి తోడనే గతించినట్లుండుటచేత స్వప్నావస్థయందుగూడ మన వారికి శాలాక్య తంత్రములగు నేత్రాది చికిత్సలు ప్రత్యేక చికిత్సలని గోచరముగాకుండుట యాశ్చర్యముగాదు.

మఱియు ప్రసవశాస్త్ర శారీరశాస్త్ర విషశాస్త్రాదు లన్ననో యాయుర్వేదమున విపులముగనున్నను అయ్యవి ఇక్కాలపు వైద్యబ్రువులకు ఆకాశకుసుమంబులగాఁ దోఁచు చున్నయవి.

ఓషధితత్వశాస్త్రము గుణపాఠములన్ననో ఆటవిడుపు పద్యములంబోలి వల్లించుటలో పర్యవసన్నములగుచున్నవి.

రసశాస్త్రమునందలి ద్రవ్యఖండములలోఁ జేరిన ఖనిజ పదార్థములు వాని శోధనమారణాదులలో కొంతజ్ఞానము న్నను యంత్రాదినిర్మాణములు, వానినుండి రసశోధనాదులు, రసాయననిష్ఠ, ఘుటికానిర్మాణము, వాదఖండమునందలిరత్నాది నిర్మాణము మొదలగు ప్రక్రియలు పైవారములను జూపెడు భట్రాజుల వాక్యావళులకన్నను నీచస్థితిలో నున్నయవి.

ఆయుర్వేద మహిమ.

చిరకాలమునకు పూర్వము లక్ష్యలక్షణ ములతోఁ బ్రఖ్యాతిగాంచిన చికిత్సాశాస్త్రము ప్రకృతము పెక్కువిషయములయందు మనవారికింగల జ్ఞానము

లుప్తమగుచున్నను కేవలాధునిక పాశ్చాత్యశాస్త్రములలోఁ గూడ పామరులగు చికిత్సకు లనువారిచే నుపయోగింపఁబడు సామాన్యపుమందులు గ్రాహ్యములగు శాస్త్రములను వివృద్ధిచేయుటంత సిద్ధౌషధములని సుప్రసిద్ధ పాశ్చాత్య వైద్యశాస్త్రవేత్తలచేఁ గూడఁ గొనియాడఁబడుచుండ నాయుర్వేదము యొక్కయు అందలి చికిత్సావిధానముల యొక్కయు మహిమను వర్ణింపఁజాలను. ఇట్టి వైద్యశ్రేష్ఠులచే నుపయోగింపఁబడు మందులయందలి యౌషధములకే యుత్కృష్టగుణమున్న నాయుర్వైద్యమును సాకల్యముగ నత్యుత్తమములతోడ నభ్యసించినచో నేటికిని వ్యర్థమైన విఫలమును బొందదని యూహించుట యబ్బురమా?

ఆయుర్వేదము నభివృద్ధిచేయు మార్గములు.

చిరకాలమునుండి మరుగుపడియున్న మిక్కిలి ఖ్యాతి గాంచిన శస్త్రచికిత్స ప్రసవచికిత్స మొదలగు చికిత్సలను మరల వృద్ధిచేయవలెనన్నచో నేఁబరస్పర మాత్సర్యముల విడనాడి పాశ్చాత్యులవలెనే గురుముఖమున నత్యుత్తమములుగ నాయుర్వేద చికిత్సల నభ్యసించి మనలను కేవల మభ్యాసభాగములో లుప్తము గగనకుసుమములంబోలియున్న శస్త్రాది చికిత్సల నన్నిటిని ప్రకృత మాయాప్రసక్తి చికిత్సలయందును అత్యుత్తమములుగను ప్రసిద్ధిఁ జెందిన పాశ్చాత్యవైద్యపుంగవుల సాహాయ్యమునఁజే నభ్యసించిన నాయుర్వేదులు శస్త్రాది చికిత్సాంగములను


అచిరకాలములోపలనే మహోన్నతస్థితికిఁ దేఁగల మనుటకు సందేహము లేదు.

ఇట్లు పాశ్చాత్య చికిత్సకుల సాహాయ్యముచే నభ్యసించి అంతట తృప్తిఁజెందక ప్రతిక్షణకాలమున నాంగ్లేయ వైద్యవరులు నవీన నవీన విషయములనెట్లు ఊహాలచేఁ గనుఁగొని లక్ష్యలక్షణములతో సిద్ధాంతపఱచుచుందురో అటులే "ఆచార్యస్సర్వ చేష్టాను లోకఏవహి ధీమతః" అను శుక్రాచార్యోక్తిని స్మరించుచు మహాజనుల పద్ధతుల నవలంబించి నవ నవ విషయములయందు బుద్ధిని ప్రవేశింపఁజేసి క్షణకాలమును గూడ వృథావ్యయముచేయక విద్యార్జనయందాసక్తులుగానుండుట ముఖ్యకర్తవ్యమైనదిగా నెంచుకొని ప్రత్యహముండాము జేయు నభ్యాసనంపత్తిచేత సంపాదించిన క్రొత్తక్రొత్త విషయములను ప్రచారపత్రములమూలమున ప్రచురపఱచి పలుదేశములయందలి పండితులచర్చకవకాశమును గలుగఁజేసి సిద్ధాంతములను గ్రంథరూపముగఁ జేర్పఱచుటయుఁ గలిగిన నాయుర్వేదము మరల మహాపదవికి రాఁగలదని వేఱుగ నుక్కి చెప్పవలెనా?

ఆయుర్వేదాభిమానులకు విజ్ఞాపనము.

ఓ భారతీయులారా! ఆర్య సంతతివారమైన మనము మనల దేశ, కాల, ఆచార, ప్రకృతి, మొదలగువానికి కొంచమైనను విరోధములేకుండ మనదేశముయొక్క శీతోష్ణ స్థితుల ననుసరించి నిరామ

యుఁడగు భగవంతుని సృష్టియగు మానవుల కారుణ్యముచేత సృజింపఁబడిన ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థములకు సాధనభూతమగు ఆరోగ్యభాగ్యమును నిరుపమానముగ శస్త్రాది చికిత్సాంగములతో గూడినట్టి ఆయుర్వేదము నభివృద్ధిచేయుటకొఱకు దగునట్టి ప్రయత్నములుగలవారిని గ్రామ పట్టణములయందు నాయుర్వేదాభివృద్ధికై స్థాపింపఁబడియున్న యాయుర్వేద వైద్యశాలా కళాశాల నభివృద్ధిఁగావింపుము లేనిచోట్ల వైద్యశాలకళాశాలలను స్థాపింపుము శక్తియుతులగు నాయుర్వేదీయ గ్రంథములను ముద్రింపుము సాధ్యమగు నంతవఱకు నాయాదేశ భాషలలో సులభశైలిని గ్రంథములను వ్రాయించి ప్రచారము చేయుము మనసోదరీ సోదరులను నాయుర్వేదము నంగీకరించి మనయావజ్జీవితకాలము స్వగాత్రములను నాయురారోగ్యములతో నుండునటుల ఆశీర్వదింపుమని పరమాత్మునియందు కృతజ్ఞతగలవారలమై యుండవలెనని సకల సహృదయ విధేయుఁడనై విన్నవించుచున్నాఁడను.



ఆయుర్వేద మార్తాండ, భిషఙ్మణి పండిత

డి. గోపాలాచార్యుల వారిచే ఆంధ్రీకరింపబడిన ఆయుర్వేద గ్రంథము.

# మాధవనిదానము.

అనేకవ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరకసుశ్రుత వాగ్భటాదుల మతములతోడను, వ్రాయబడినది.

1. వైద్యుల సహాయము లేకయే సులభముగ వ్యాధులను గుర్తించునటుల జేయుటయందు దీనినిమించిన గ్రంథమింకొకటిలేదు.

2. జ్వరము, అతిసారము, పాండు, సంజు, మొదలగు 100 ప్రధాన వ్యాధులయొక్కయు, వాని అంతర్భూతములగు 1000 రోగములయొక్కయు, పుట్టుటకు కారణములను, అవి రాబోవు లక్షణములను, వాని నిజస్వరూపములను, విశేషముగ వ్యాపించు రీతులను, వాని సంఖ్యాభేదములను, సాధ్యాసాధ్య లక్షణములను, వ్యాధులు కుదరకపోవుటను సూచించెడు ఉపద్రవములను, ఇట్టి యనేక విషయములనన్నింటిని ఈగ్రంథము విపులముగ సూచించుచున్నది. ఈ గ్రంథము సంస్కృతమున గల మధుకోశ, ఆతంకదర్పణము, పంజిక, మొదలగు వ్యాఖ్యానముల ననుసరించియు భాషాంతరీకరింపబడినది. సామాన్యముగ వ్రాయబడిన ఆంధ్రటీకవలెగాక అనేకవిషయములతో నిండియున్నది. సంస్కృతము రానివారికిని, ఆంధ్రభాష సామాన్యముగ వచ్చినవారికిని, వైద్యసామాన్యులకును మిక్కిలి యుపయోగము.

3. ఉపోద్ఘాతమునుబట్టి ఆయుర్వేదముయొక్క ప్రాముఖ్యము, సత్సంప్రదాయము చక్కగ విశదమగును. రాయల్, అక్టేవో, 50 పౌనులు గ్లేసుకాగితములమీద సుందరముగ ముద్రింపబడి రమారమి 600 పుటలు కలిగియున్నది.

వెల, పోస్టుఖర్చులుగాక రు. 3-0-0.

ఆయుర్వేద మార్తాండ, భిషఙ్మణి,

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్.,

ఆయుర్వేదాశ్రమం, 55-ఆచారప్పన్ వీధి, జార్జిటవున్,

చెన్నపట్టణము.

Telegraphic Address "PANDIT", MADRAS.

శ్రీరస్తు.

భరతఖండమునందలి కలకత్తా, బొంబాయి, బనారస్,
మొదలగు పట్టణములయందు జరిగిన చిత్రవస్తు మహాప్రదర్శనములయందు
బంగారు పతకములను, మొదటితరగతి యోగ్యతాపత్రములను
శ్రీ శ్రీ శ్రీ గద్వాలమహారాణీ గారినుండి మహా[illegible]కటాక్షములతో
బంగారు పతకములను బొందిన
ఆయుర్వేదమార్తాండ, భిషగ్మణి

పండిత డి. గోపాలాచార్లు, ఎ వి. యస్., గారిచేత,

శాస్త్రోక్తముగ తయారుచేయబడిన

# ఆయుర్వేదీయౌషధములు.

---

## ప్రమేహభంజని.

మధుమేహము, బహుమూత్రములను ప్రమేహవ్యాధులను పోగొట్టి, యెట్టి యవస్థలోనయినను రోగికి శ్రమ నివారణమును కలుగజేయుటకు సిద్ధము చేయబడిన నిరుపద్రవమును నిశ్చయమునయిన యౌషధము. ఈ యౌషధమువలన గుణమును గాంచిన గొప్పవారనేకులు దీనివలన తమకు కలిగిన అధిక ప్రయోజనమును కృతజ్ఞతాపూర్వకముగ నొప్పుకొనుచున్నారు. వెల రు. 2—8—0.

## వజ్రదంతమార్జనము.

ప్రతిదినము దంతధావనము చేసినయెడల, దంతములనుండి రక్తము కారకుండ జేసి, దంత సంబంధమగు నితర వ్యాధులను నిర్మూలముచేసి దంత మూలములకు బిగువు దార్ఢ్యము గలుగజేయును. డబ్బా 1-కి-4 అణాలు.

## మృగమదవటి.

కస్తూరి బలవర్ధమయినదిగ సర్వత్ర యంగీకరింపబడి యున్నది. ఈ మాత్రలుగల ఒక సీసా ప్రతికుటుంబములో నుండవలసియున్నది. సకాలములో నీ మాత్ర లుపయోగింపబడిన యెడల జ్వరమును రాకుండ చేసికొన వచ్చును. మఱియు జలుబు, రొమ్ముపడిశము, సన్నిపాతములను పోగొట్టును.
వెల సీసా 1-కి రు. 1.

## పూజ్యపాదవటి.

నరములయొక్క జాడ్యస్థితినిబట్టి శరీరములో కలుగు నొప్పులకిది యాశ్చర్యకరమయిన యౌషధము. మరియు పక్షవాతములను, వచ్చువాతములను, నిర్మూలముచేయును. హృదయమునకు మిక్కుటముగు బలమును గలుగ జేయును. వెల సీసా - 12-అణాలు.

## పంచానన లేపము.

ఈ యౌషధము తామరను శుభ్రముగ పోగొట్టి, గడవనుండ నుపయోగించిన యెడల, తిరిగి యెప్పటికి పొడచూపకుండ చేయును. ఈ తరగతిలో చేరిన తక్కిన యౌషధములవలె నిది బట్టలను చెడగొట్టునదికాదు.

వెల డబ్బా 1-కి 8-అణాలు.

## సుఖవిరేచనవటి.

మీరెక్కడికయినను ప్రయాణము చేయవలసియున్న యెడల, ఈ యౌషధము నొక సీసాను కూడ నుంచుకొనవలయును. మాత్ర మిరపగింజ కంటె నధిక ప్రమాణముండదు. అసహ్యములేనందున సేవించదగినది. మలబద్ధకమును నివారించి శరీరమును ఆరోగ్యస్థితియందుంచును. పసిబిడ్డలుకూడ నుపయోగింపనగును. వెలసీసా 1-కి 8-అణాలు.

## అజీర్ణపంచాననము.

అజీర్ణమువల్ల కలిగెడు అనేకవ్యాధులలో జ్వరము, నిద్రలేకపోవుట, రొమ్ములో బరువు, నిస్త్రాణ, బలహీనము, కడుపునొప్పి మొదలగునవి కొన్ని మాత్రమయియున్నవి. మా యజీర్ణపంచాననము అజీర్ణమును పోగొట్టుటకు రాజౌషధము. కడుపులో భారముగ నున్నపుడు దీనిని ఉపయోగించుకొని, క్షణకాలము సౌఖ్యమును గాంచుడు. వెల డబ్బా 1-కి రు. 1.

## జీ వా మృ త ము.

బలహీనమును పోగొట్టి, వ్యాధులను రాకుండ జేయుటకు అమోఘమైన యౌషధరాజము. ఇయ్యది తేలికయగు లోహముతో కూడినదిగాన రక్తవృద్ధినిజేసి బలమునుగలిగించి, నిస్త్రాణలను రూపుమాపి, శరీరపాటవమును యథాస్థితికి తెచ్చుటలో అద్వితీయమైనది. వెల సీసా 1-కి రు. 3.

## కోరంజాలవటీ.

ప్రతిదినము కోరంజాలములో నుపయోగించుట సిద్ధమైయున్నది. మిక్కిలి బలమును కలుగ జేయుటయే గాక, కోరంజాలమునకు సహజమైన పుట్టింపు నోటిదుర్గంధమును పోగొట్టి, కంఠనాళములను స్వరమును శుద్ధిపరచిన సహాయము చేయును. 50 మాత్రలుగల సీసా 8 అణాలు.

## కేశప్రసాధన తైలము.

శిరస్సు చల్లనైనట్లు చేసి వెంట్రుకలు రాలిపోకుండ నిగనిగలాడు వృద్ధిచేసి, అకాలమున నెరయకుండునట్లు చేయును. మనుగడగా నుండు నరులు దీని నుపయోగించుటచే కలిగిన లాభము అనవసరము. వెల సీసా 1-కి రు. 1.

## వృష్యయోగము.

శరీరమునకు దీర్ఘవృద్ధిని బలమును కలుగ జేయుటయందు ఈ యోగము శ్రేష్ఠమైనదని సర్వత్ర యెంచబడియున్నది. మనమునకు, మనమునందుండు నరములకును ప్రధానాధ్యక్ష ధాతువులకును పటుత్వమును, నరవృద్ధిని, వృషబలమును కలుగ జేయుటయందిది సంజీవి వంటిది.

వెల డబ్బా 1-కి రు. 1—4—0.

## శృంగ వటీ.

రెండు మూడు దినములలో శరీరములోని దోషమును పోగొట్టి సర్వస్థానముల నుండి వీర్యము ప్రవాహము నాపును. దీర్ఘకాలమునుండి బాధించుచున్న వ్యాధులయందు నాలుగు దినములు సేవించిన రోగిని మిక్కిలి మంచి స్థితికి తెచ్చుట నిశ్చయము.

వెల 24 మాత్రలుగల సీసా 1-కి రు. 1—8—0.

## అమృత కాముని తైలము.

దేహమునకును మనస్సునకు మంచిబలమును, నేత్రములకు చలువను, వెంట్రుకలకు వృద్ధిని, సౌందర్యమును, కాంతిని కలుగజేయు అభ్యంగన తైలము. దీనివలన తలనొప్పులు, మంటలు, ఒంటికాలనొప్పులు మొదలగు శిరోవాతములు తగ్గియుండుట, పుండులు కట్టుట, శరీర తాపము మొదలగు దుర్గుణములన్నియు నివారణమగును. విద్యార్థులకు బుద్ధిబలము నుపయోగించి కార్యము చేయు ప్రతివారికిని సర్వదా చేతనుండదగినది. సీసా 1-కి 14 అణాలు.

## అశోకవటి.

స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతుసంబంధమగు నొప్పులను, ఇతరజబ్బులను, గర్భాశయములు పలు విధగారణములచే చెడుటవలన నేర్పడిన సమస్తవిధ వ్యాధులను మొదలంట రూపుమాపుటలో నిస్సందియము. వ్యాధి నివారణమయిన పిదప గర్భోత్పత్తియు సుఖప్రసవమును ఈ యౌషధ సేవవలన నేర్పడుచున్నవి.

వెల సీసా 1-కి 12-అణాలు.

## సిద్ధగంధక రసాయనమ్.

కుష్టు వ్యాధులను బోనడచుటలో శమోఘమయినది. రక్తశుద్ధిని చేయుటయందీ యౌషధమునంగల అత్యద్భుతమగు గుణమునుబట్టి చర్మ వ్యాధుల న్నియు కొద్దిరోజులో యౌషధ సేవవలన నివారణమగుచున్నవి. ఏడుదినముల యౌషధమునకు వెల రు. 2—8—0.

## మానసోల్లాసిని.

విశేషపరిశ్రమమువల్లను విచారములవల్లను మనోవ్యాకులములవల్లను మెదడు బలహీనమయిన వారికి పరమోపకారమయినది. మనోబుద్ధి దారుఢ్యములను బలపరచుటయందు నిరుపమానమయినది. పరీక్షలకు చదివెడు ప్రతివారును దీనిని సంపాదించి యుపయోగించుకొనవలయును.

వెల సీసా 1-కి రు. 2—8—0.

## రక్త శోధక.

సవామేహములచేతను, రసదోషములచేతను, యింకననేక కారణముల చేతను, చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. పురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను నిర్మూలము జేయును. నోటిపూతలను, అపుడపుడువచ్చు కండ్లకలకను బోగొట్టును. వెల బుడ్డి రు. 2-8-0.

## అబలా సంజీవిని.

( స్త్రీలకుగలుగు మదమూర్ఛలకు సిద్ధౌషధము. )

యువతులగు స్త్రీలకు ననేక కారణములచే గలుగు అపస్మారములను, మూర్ఛలను, గర్భాశయదోషములను, మరియు స్త్రీలకుం గలుగు పలువిధ మనోవికారములను, బోనణచును. గర్భిణీ స్త్రీలు దీనిని సేవించిన,

గర్భాశయమునకు మిక్కిలి బలమును, సుఖప్రసవమును, గలుగంజేయును. గర్భిణీస్త్రీలకు గలుగు వాంతులను, కడుపులోనిమంటలను, పాండురోగమును బోగొట్టును. మఱియు, ఇది త్యాగి స్త్రీలకేకాక మనుజసామాన్యముగ సంభవించు మూర్ఛలను అపస్మారములనుకూడ నశింప జేయును. వెల బుడ్డి రు. 1-8-0.

## వృశ్చికదంశ నివారిణి.

తేలుకుట్టినచోట దీనిని పుయ్యినయెడల, 5 నిముషములలోనే కుట్టిన చోటకూడ బాధను లేకుండునట్లు చేయునని అనేకవేల మహాశయులు వ్రాయుచున్నారు. బళ్లారి, నెల్లూరు వగైరాల వారలేగాక, బెంగుళూరు, బర్మా, మొదలగు దూరదేశీయులుకూడా, తేలుకాటునకు నింతకంటె వేరొక మందు లేదని సాక్ష్యమిచ్చుచున్నారు. వెల బుడ్డి రు 0—8—0.

## జంబీరరసాయనము.

( పైత్యములకు మంచిది. )

నోటనీళ్లూరుట, తలతిరుగుట, రొమ్మునొప్పి, రొమ్ములోమంట, కడుపులో త్రిప్పుట, వాంతియగుట, పసరువెళ్లుట — ఈ మొదలగు పైత్యవికారములకు మిగులమంచిది. మఱియు, పైత్యాజీర్ణములకు, గర్భిణీకి గలుగు పైత్య వికారములకు, మిక్కిలి గుణకారి. వెల బుడ్డి రు 0—6—0.

## చ్యవనప్రాశన.

( ఉబ్బసములకు, కాసములకు, బలమునకు ముఖ్యము. )

ఉబ్బసము దగ్గులను, క్షయ దగ్గులను, సామాన్యపు పొడిదగ్గులను, రొమ్ముపటిశము వలన కఫము జారక గట్టిగానుండుటను, నివర్తిజేయును. రొమ్మునకు, ఊపిరితిత్తులకు, బలమును కలిగించును. క్షయరోగులంతటివారికి కసమాన పుష్టిని శరీరమునకు శక్తిని, కలిగించును. బాలురును, వృద్ధులునుగూడ సేవింపదగును. బలమునకు దీసికొను చేపనూనెకంటె వేయిరెట్లు పనిజేయును. ఉబ్బసము వగయిరాలను రాకుండ కాపాడును. వెల టిన్ను రు. 2—8—0.

## చందనాసవ.

మూత్రనాళపు మంటలను, మూత్రద్వారమునుండి యనేక కారణములచే ననేకవిధములుగ కల్గెడి స్రావములను, రక్తమును చీము స్రవించు రోగములను, బహుమూత్రములను, నాభివ్రణములను, శరీరతాపములను పోగొట్టును-

వెల బుడ్డి రు. 1—8—0.

## అశ్వసీవటి.

( అన్నివిధ జ్వరములను నాశనము. )

ప్రతిదినము వచ్చెడి జ్వరములను, దినమువిడిచినను వచ్చెడి జ్వరములను, వర్షాంతములవరకు విడువని జ్వరములను, బల్లలతోకూడిన జ్వరములను కూడ నతిశీఘ్రముగా మాయముచేయును. వెల బుడ్డి రు. 0—12—0.

## చంద్రకలా.

( తలనొప్పులను మాయముచేయును. )

ఒంటికణతనొప్పులు, అన్నివిధములగు తలనొప్పులు, పడిశము, రొమ్ము పడిశము, కల్లె, దగ్గు, సామాన్యవాపులు, కీళ్లవాపులు— మొదలగు వాటి యందు దీనిని రుద్దినతోడనే, బాధ మాయమగును, ఇది ప్రతియింటనుండ దగిన కుటుంబౌషధము. వెల బుడ్డి రు, 0—8—0.

## మకరధ్వజ.

రోగసామాన్యములను నాశనముచేయుటయందును, అనేక కారణముల చేత బలహీనతనొందిన వారికి బలమును కలుగజేయుటయందును, హిందూ వైద్యశాస్త్రమున నింతటి ఖ్యాతిగలమందు వేరొకటిలేదు. నియ్యగి,బంగారు మొదలగు మిక్కిలి విలువగల పదార్థములచేత తయారుచేయబడినది.

వెల, తు 1-కి రు 24—0—0 ; 7 రోజుల మందు రు 1—0—0.

## సిద్ధమకరధ్వజ.

పై మందువలెనే, అత్యధికమగు బలమును, మొదడుకు నరములకు శక్తిని, కలిగించును. మఱియు నపుంసక దోషములను కూడ పోగొట్టును. నియ్యది, ముత్యములు, బంగారు, మఱియు యితర లోహములతో చేయబడిన యమూల్యౌషధము. వెల, తు 1-కి రు 80-0-0 ; 7 రోజులమందు రు 5-0-0.

## నారాయణతైలము.

పక్షవాతములు, చచ్చువాతములు, కీళ్లనొప్పులు, వాపులు, శిరోవాత ములకు,దీనిని పైనరుద్దుటచేత నిర్మూలముచేయును. వెలబుడ్డి రు 2—8—0.

## నాడీవ్రణాంతక.

నారికురుపులకు వజ్రాయుధమువంటిది. గొప్పవారలనేకులు దీనిని యుపయోగించి దీనిపేరు సార్థకమనిరి. వెల బుడ్డి రు 0—12—0.

మాతులుంగి రసాయనము.

( గర్భిణీ స్త్రీలకు సంజీవి. )

గర్భిణీస్త్రీలకు అనేక రోగములచే సంభవించు వాంతులు మొదలగు వ్యాధులను, బలహీనమును, శోషణమును పోగొట్టును. మరియు గర్భస్థ శిశువునకు బలమును కలుగజేయును. అధిక ప్రయాసచే ప్రసవించు స్త్రీలకు, కాన్పుభయమనునది దరిజేరనీక సులభముగ ప్రసవము చేయుటయేగాక, గర్భిణీ స్త్రీలపాలిటికి సంజీవని యనదగు. వెల బుడ్డి కు 1—8—0.

నారాయణతైలం.

శరీరమునకు బలము జేయు మర్దనము. నోటి వెంట, ముక్కు వెంట, చెవుల నెత్తురుకు అమోఘమైనది. సర్వాంగములకు బలమును కలుగజేయును.

వెల టిన్ను కు 1—8—0.

నేత్రధార.

కండ్లకలక, మంటలు, పుసిగట్టుట, నీరు కారుట, మసక, మొదలగు వానిని తొలగించును. వెల బుడ్డి కు 0—8—0.

సర్వశూల సంహారిణి.

శూలనొప్పులను, చిరకాలాజీర్ణములను, వాంతులను, శోష్యమును. కుడిపక్కగలుగు కొన్ని శూలలను, త్రిశూలలను వంటివి. అజీర్ణములను, శూలలనునివర్తి జేసి, రక్తమును వృద్ధి జేయును. వెల బుడ్డి కు 0—12—0.

వాశారిస్తం.

జలుబుతో కూడినట్టి గాని, జలుబు లేనట్టి గాని ఉబ్బసములను నశింప జేయును. క్షయరోగులకు, గొమ్ముసడిలములను, ఊపిరితిత్తులకు జేరిన ప్రతి వ్యాధికిని, రక్తపిత్తమునకును, గర్భమువంటివి. వెల బుడ్డి కు 1—0—0.

సూరణపాకం.

రక్తముతో కూడిన మూలశంఖను అద్భుతముగా కుదుర్చును, మరియు మొలలతో కూడిన మూల బాధ్యమును నివర్తిజేయును. వెల టిన్ను కు 2-.-0.

స్వర్ణ[illegible] వ్యాధిహరను.

చిరకాలమునుండియున్న అజీర్ణవాతములకు అనుపానభేదముచే, కడుపుబ్బగములను, పులితేపులను, శోషణమును 7 రోజులలో [illegible]

## స్వర్ణ వంగం.

శుక్లనష్టములను, స్వప్న స్ఖలనములను, సంజీవివంటిది. మఱియు చిరకాలపు శగరోగములను ధ్వంసముచేయును. 7 రోజులమందు వెల రు 4-0-0.

## శ్వాస నివారక.

ఊపిరి ఆడక, ఉక్కిరి బిక్కిరిగాను అతి ఘోరముగ బాధపడు ఉబ్బస రోగులు దీనిపొగ నాఘ్రాణించినతోడనే, సూర్యోదయముచే మంచు విడిసినటుల ఉబ్బసము విడసిపోవును. వెల బుడ్డి రు 0—8—0.

## వ్రణరోపణి.

గజ్జి, చీడ, పాసినపుండ్లు, కాలినపుండ్లు, వీనిని నిస్సంశయముగ నిర్మూలము జేయును. వెల డబ్బా రు 0—4—0.

## వసంత కుసుమాకరం.

బహువిధ మూత్రవ్యాధులకును, మూత్రమందలిగల తీపు దోషము కును, ఆర్యవైద్యశాస్త్రమున సుత్తమతమమని ఘంటాపథముగ జెప్పంబడు చున్నది. మఱియు, మధుమేహ బహుమూత్రవ్యాధులచే గలుగు రాచపుండ్ల కురుపులను రాకుండజేయును. గుండెకాయకును, నరములకును, బలమునిచ్చు టలో దీనికి సరిపోల్చుటకు మాకు గోచరముగాకున్నది.

వెల తు 1-కి రు 80—0—0 ; 7 రోజులమందు రు 5—8—0

---

పోస్టేజి వి. పి. వగైరా ఖర్చులు కొనువారే భరించవలెను.

మావద్ద ననేక వ్యాధులకు ఔషధములు సిద్ధముగనుండును.

కోరువారికి క్యాటలాగు ఉచితముగా పంపబడును.

ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి
పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్.
టెల్లిగ్రాఫ్ అడ్రస్ "పండిట్" మదరాస్.
ఆయుర్వేదాశ్రమం, 55 ఆచారప్పవీధి, జార్జిటవున్, మదరాస్.